

ఎత్తు బంగారాన్ని సమర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్

స్పీకర్‌కు చేదు అనుభవం

తల్లుల దర్శనంలో విఫలమైన అధికారులు

ములుగు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : తల్లుల దర్శనానికి శనివారం మేడారానికి వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు చేదు అనుభవం ఎదురైంది. ప్రొటోకాల్ మేరకు స్పీకర్‌కు సమ్మక్క-సారలమ్మల దర్శనం కల్పించడంలో జిల్లా యంత్రాంగం వైఫల్యం చెందింది. ముందుగా మంత్రి సీతక్క స్పీకర్‌కు స్వాగతం పలికి ఎత్తు బంగారాన్ని తులాభారం వేయించిన అనంతరం సమ్మక్క గద్దె వరకు తోడుకొని వచ్చింది. అక్కడ జిల్లా అధికార యంత్రాంగం, ప్రొటోకాల్ అధికారులు సమ్మక్క గద్దె వద్దకు స్పీకర్‌ను తీసుకెళ్లి మొక్కులు చెల్లించే చర్యలు చేపట్టారు. అయితే అక్కడి నుంచి సారలమ్మ గద్దెకు తీసుకెళ్లాల్సి ఉండగా భక్తుల రద్దీ కారణంగా విఫలం చెందారు. దీంతో గద్దెల మధ్య నుంచే స్పీకర్ వెనుదిరిగి కేవలం సమ్మక్క, పగిడిద్దరాజు, గోవిందరాజును దర్శించుకున్నారు. ప్రొటోకాల్ మేరకు స్పీకర్‌కు తల్లుల దర్శనం కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమవడం చర్చనీయాంశమైంది.

మేడారంలో మావోయిస్టులు ?

ములుగు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : మేడారం సమ్మక్క-సారలమ్మను ఐదుగురు మావోయిస్టు నేతలు దర్శించుకున్నట్లు సమాచారం. దండకారణ్యం నుంచి ఐదుగురు నేతలు భక్తులతో కలిసి శుక్రవారం తెల్లవారుజామున గద్దెలపైకి వచ్చి ఎర్రని వస్త్రాలను తల్లులకు సమర్పించి మొక్కులు చెల్లించినట్లు తెలిసింది. వారిలో ఇద్దరు కీలక నేతలు ఉన్నట్లు మాచారం.

నిఘావర్గాల ఆరా

సాధారణ భక్తుల మాదిరిగా మేడారం వచ్చిన మావోయిస్టులపై నిఘా వర్గాలు ఆరా తీశాయి. వచ్చిన ఐదుగురిలో ఇద్దరు కీలక నేతలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది.

మేడారం ఘటనలపై సీఎంవో సీరియస్

- **వివాదాస్పద పోలీస్ అధికారులకు క్లాస్**
- **నిఘా వర్గాల ద్వారా నివేదిక తెప్పించుకున్న ఉన్నతాధికారులు**

ములుగు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : జాతరలో వివాదాస్పద సంఘనలకు పాల్పడిన కొందరు పోలీస్ అధికారుల తీరుపై ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి తల్లుల దర్శన సమయంలో గద్దెల సమీపంలో భక్తులపై పోలీసులు దాడికి పాల్పడడం, సీఎం డౌన్‌డౌన్ అంటూ భక్తుల నినాదాలు చేయడం, మీడియా పాయింట్‌కు వెళ్లకుండా జర్నలిస్టులను అడ్డుకున్న ట్రైనీ ఐపీఎస్ తీరు, ఏఆర్ ఎస్సైని చితకబాదిన ఎస్సీ వ్యవహారంపై ఆరా తీశారు.

ఈ ముగ్గురు అధికారులను సీఎంవో తీవ్ర స్థాయిలో మందలించినట్లు తెలిసింది. మీడియాలో వచ్చిన కథనాలపై నిఘా వర్గాలు ఆరా తీసి, సీఎంవోకు నివేదిక పంపించినట్లు తెలిసింది.

ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

- **హైకోర్టు జడ్జి రాజేశ్వర్‌రావు**
- **పలు కోర్టుల పరిశీలన**

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 24 : ప్రజలకు సత్వర న్యాయం అందించాలని హైకోర్టు జడ్జి రాజేశ్వర్ రావు అన్నారు. భూపాలపల్లిలోని కోర్టులను శనివారం పరిశీలించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్క నాటి కేసుల స్టేటస్ ఆన్‌లైన్‌లో చెక్ చేసుకునే యంత్రాన్ని ప్రారంభించారు. అలాగే జిల్లా కోర్టులో జడ్జి చాంబర్ , కాన్ఫరెన్స్ హాల్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి, ములుగు జిల్లాల న్యాయాధికారులతో సమావేశం నిర్వహించి మా ట్లాడారు. ప్రజలకు న్యాయ స్థానాలపై నమ్మకం పెంపొందించే బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్జిలు నారాయణబాబు, లలితా శివజ్యోతి, జయరాంరెడ్డి, మాధవి, రామచంద్రరావు, జే సంధ్య, అఖిల, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎదులాపురం శ్రీనివాస్, కార్యదర్శి ఆనందరావు, మెరుగు రవీందర్, న్యాయవాదులు, కోర్టు, పోలీస్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

కృష్ణకాలనీ : జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్క నాటుతున్న హైకోర్టు జడ్జి రాజేశ్వర్‌రావు

మహదేవపూర్‌లో కోర్టు ఏర్పాటుకు పరిశీలన

మహదేవపూర్ : మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేసేందుకు అనుకూలమైన ప్రభుత్వ భవనాలను శనివారం హైకోర్టు జడ్జి ఎన్ రాజేశ్వర్ రావు, భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణ బాబు, ఇతర జల్లాల జడ్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పాత మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. మహదేవపూర్‌లో సబ్, మున్సిఫ్ కోర్టులను ఏర్పాటు చేయాలని హైకోర్టు జడ్జిని ఎంపీపీ రాణిబాయి కోరారు. అనంతరం ఆయనను ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, జూనియర్ జడ్జిలు, ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణ, సీఐ రాజేశ్వర్‌రావు, న్యాయవాదులు, ఎస్సై ప్రసాద్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి పూజలు

కాళేశ్వరం : కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో హైకోర్టు జడ్జి రాజేశ్వర్‌రావు కుటుంబం శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జడ్జిలు నారాయణబాబు, రాంచందర్‌రావు, అఖిల , డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ రాజేశ్వర్ రావు, ఎస్సై భవానీసేన్, ఆలయ పర్యవేక్షకుడు బుర్రి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుపై దాడి హేయం

కాటారం, ఫిబ్రవరి 24 : సీనియర్ జర్నలిస్టు శంకర్‌పై ఇటీవల దాడికి పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్యగా పేర్కొన్నారు. శంకర్‌పై దాడిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

వెంకటాపురం (నూగూరు) ఫిబ్రవరి 24 : మండలంలోని గొల్లగూడెం సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు గాయపడ్డారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు పనికి వెళ్లి తిరిగి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా ఆలుబాక నుంచి వస్తున్న బొలెరో ట్రాలీ వారిని వెనుక నుంచి ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో స్వరూప, కుమారి, దుర్గ, రాజేశ్వరి తల, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై అశోక్ ఘటన ప్రాంతానికి వెళ్లి గాయపడిని వారిని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నేటి నుంచి లక్నవరం సందర్శన పునఃప్రారంభం

గోవిందరావుపేట, ఫిబ్రవరి 24 : లక్నవరం సందర్శన నేటి (ఆదివారం) నుంచి పునఃప్రారంభిస్తున్నట్లు టీఎస్‌టీడీసీ అధికారులు తెలిపారు. మేడారం జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఐదు రోజుల పాటు సందర్శన నిలిపివేసిన విషయం తెలిసిందే. జాతర ముగిసినందున సందర్శకులను అనుమతిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ముగిసిన పూరెడుగుట్ట మినీ జాతర

చిట్యాల, ఫిబ్రవరి 24 : మండలంలోని మినీ మేడారం పూరేడుగుట్ట జాతర శనివారం ముగిసింది. పెద్దపల్లి, జయశంకర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సమ్మక్క-సారలమ్మ పూరేడుగుట్టకు తిరుగు ప్రయాణంతో జాతర ముగిసినట్లు ఎండోమెంట్ అధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. జాతరకు సుమారు 2 లక్షల మంది హాజరైనట్లు వెల్లడించారు. గద్దెల మీద హుండీలను గ్రామపంచాయతీలోకి తరలించామని, వాటిని ఆదివారం లెక్కించనున్నట్లు ఈవో తెలిపారు.

మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలో సమ్మక్క-సారలమ్మ జాతర శనివారంతో ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన జాతరకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క, సారలమ్మ తల్లులను పూజారులు వన ప్రవేశం చేయించి జాతరను ముగించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై మాధవ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామప్ప, గట్టమ్మ వద్ద మేడారం భక్తుల సందడి

రామప్పలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ దేవాలయం మేడారం భక్తులతో సందడిగా మారింది. శనివారం మేడారం వెళ్లే భక్తులు మొదటి మొక్కులను గట్టమ్మ తల్లికి సమర్పిస్తారు. ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల వేల సంఖ్యలో సందర్శించి పసుపు, కుంకుమ, చీర, సారె, పూలు, పండ్లు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వారం నుంచి వేల సంఖ్యలో భక్తులు సందర్శించగా శనివారం రద్దీ తగ్గుముఖం పట్టింది. రామప్ప దేవాలయం మేడారం భక్తులతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం మేడారం భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్పను సందర్శించడంతో భక్తులతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. చెరువు వద్దకు పోలీసులు అనుమతించకపోవడంతో భక్తులు నిరాశతో వెనుదిరిగారు.

పోలీసుల తీరుపై విమర్శల వెల్లువ

ములుగు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : మహా జాతరలో గతంలో ఎన్నడూలేని విధంగా పోలీస్ శాఖపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. టీమ్ వర్క్ లేకపోడం, కొందరు అధికారుల తప్పిదాలు, వివాదాస్పద సంఘటనలకు పాల్పడి పోలీసుల పరువుతీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తల్లుల దర్శన సమయంలో గేట్లు మూసి వేసి సామాన్య భక్తులను చాలాసేపు నిలిపివేయడంపై తప్పుపడుతున్నారు. అంతేకాకుండా రెచ్చిపోయిన పోలీస్ అధికారులు భక్తులపై లాఠీచార్జి చేశారు. దర్శనం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి గద్దెల నుంచి బయటికి వస్తున్న సమయంలోనే సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. హిజ్రాలపై దాడి, మీడియా ప్రతినిధులపై జులుం ప్రదర్శించడం, ట్రాఫిక్ నియంత్రణ కోసం సరియైన చర్యలు తీసుకోకపోవడం, ప్రొటోకాల్ విషయంలో ఎవరిని లెక్కచేయకపోవడం, ఆర్ఎస్సైపై పోలీస్ అధికారి దాడి, సిబ్బంది నిరసనలు లాంటి సంఘటనలు నెలకొన్నాయి. ఈ ఘటనలపై భక్తుల నుంచి, చివరికి పోలీస్ సిబ్బంది నుంచి కూడా ఉన్నతాధికారులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. జాతర అనుభవం లేని ఐపీఎస్‌లకు డ్యూటీలు వేయడం వల్లే ఇలాంటి సంఘనలు జరిగాయని, ఎంతో కాలంగా జాతర డ్యూటీ చేస్తున్న కింది స్థాయి అధికారులు, సిబ్బంది అంటున్నారు.

ఈజీఎస్ పనులు పక్కాగా చేపట్టాలి

గ్రామీణాభివృద్ధి జిల్లా అధికారి నరేశ్

కాటారం, ఫిబ్రవరి 24 : ఈజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న పనులు పక్కాగా చేపట్టాలని, మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామీణాభివృద్ధి జిల్లా అధికారి పల్లికొండ నరేశ్ సూచించారు. ఇటీవల బదిలీపై వచ్చిన డీఆర్డీవో శనివారం మండలంలో పర్యటించారు. కాటారం-మంథని రహదారి వెంట ఎంఎల్ఏపీలో భాగంగా నాటిన మొక్కలు, చేపట్టిన పనులను పరిశీలించారు. ధన్వాడలో ఈజీఎస్ కూలీలకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన డీఆర్డీవోను ఎంపీడీవో బాబు, ఏపీవో వెంకన్న, సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రవళి, మనోజ్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ఎఫ్ఏ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో నరేశ్

గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో బోరుబావి ఏర్పాటు

వాజేడు, ఫిబ్రవరి 24 : మండలంలోని మండపాక గ్రామంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక తాజా మాజీ సర్పంచ్ వాసం మల్లీశ్వరి బోరుబావిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సంస్థ నిర్వహకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ బోర్‌వెల్ ఇన్‌చార్జి పాస్టర్ రాయుడు జయరాజు, ముర్రం రాజేశ్, మోషె, శ్రీను, మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

మోటర్ ఆన్ చేస్తుండగా..

పెద్ద బాపు(ఫైల్)

కాటారం, ఫిబ్రవరి 24 : మండలంలో శనివారం విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. కాటా రం ఎస్సై అభినవ్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. దామెరకుంట జీపీ పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన రైతు సంతోషం పెద్ద బాపు(64) తన పొలం వద్ద మోటర్ ఆన్ చేయగా పని చేయలేదు. విద్యుత్ తీగలను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతర రైతులు గమనించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడి భార్య పార్వతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పెద్దబాపుకు భార్య పార్వతి, ఇద్దరు కుమారులు, ఓ కూతురు ఉండగా మూడు నెలల క్రితం అనారోగ్యంతో చిన్న కొడుకు మృతి చెందాడు. తక్కువ వ్యవధిలో ఇద్దరిని కోల్పోయిన ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

భక్తులు పెద్ద మనస్సుతో క్షమించాలి

మంత్రి కొండా సురేఖ

ములుగు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): మహా జాతరలో భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పెద్ద మనసుతో క్షమించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ మేరకు మంత్రి శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతర నిర్వహణలో సహకరించిన అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి కుంకుమ భరిణే అంత పవిత్రంగా రాష్ట్రంతో పాటు ప్రజలను కాపాడుకుంటామన్నారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణ, అన్ని శాఖల సహకారం, చిత్తశుద్ధితో పనిచేసి జాతరను విజయవంతం చేశామని చెప్పారు. భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేశామని తెలిపారు. కోట్లాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కొన్ని ఇబ్బందులు ఎదురైతే మన్నించాలన్నారు. తల్లుల దయ తెలంగాణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న మంత్రి సురేఖ

తల్లులను దర్శించుకున్న ప్రముఖులు

గద్దెల వద్దకు వస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

తాడ్వాయి, ఫిబ్రవరి 24 : సమ్మక్క-సారలమ్మను శనివారం పలువురు ప్రముఖులు తల్లులను దర్శించుకున్నారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ వడ్డూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, హైకోర్టు జడ్జిలు హరిప్రియ, రేవతి, డీఐజీ కొత్తకొండ శ్రీనివాస్‌రెడ్డి, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు తల్లులకు ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పస్రా మీదుగానే వీఐపీ, వీవీఐపీ వాహనాలు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 24 : జాతరకు వచ్చే వీఐపీ, వీవీఐపీ వాహనాలను పస్రా మీదుగా మేడారంకు తరలించారు. శుక్రవారం సాయంత్రం మేడారం, తాడ్వాయి రహదారిలో ట్రాఫిక్ జామైన సమస్యను దృష్టిలో ఉంచుకున్న పోలీసులు భక్తులకు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శనివారం హనుమకొండ, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను పస్రా నుంచి చింతల్ మీదుగా మేడారంకు పంపించారు. ఇంతకు ముందు వీవీఐపీ, వీఐపీ వాహనాలను తాడ్వాయి మీదుగా మేడారంకు నేరుగా పంపించారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని పోలీసులు శనివారం పస్రా మీదుగా పంపించడంతో ట్రాఫిక్ సమస్య కాస్తా తగ్గింది.

మేడారంలో చిరు జల్లులు

తాడ్వాయి, ఫిబ్రవరి 24 : మేడారం జాతర పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం చిరు జల్లులు కురిశాయి. ప్రతి జాతర సందర్భంగా తల్లులు గద్దెలపై కొలువు దీరిన సమయంలో ఏదో ఒక రోజున వర్షం కురుస్తుంది. ఈ జాతరలో కూడా తల్లుల వన ప్రవేశానికి ముందు సాయంత్రం 7గంటల ప్రాంతంలో వర్షం కురువడంతో తల్లుల మహిమేనని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ అధికారులపై భక్తుల ఆగ్రహం

తాడ్వాయి, ఫిబ్రవరి 24 : బస్టాండ్‌లో బస్సులు లేకపోడంతో ఆర్టీసీ అధికారులపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుగు ప్రయాణం అయ్యారు. జాతరకు ముందు బస్సులు పెద్ద ఎత్తున నడిపిస్తున్నామని చెప్పి తిరుగు ప్రయాణంలో బస్సులు అందుబాటులో లేకపోవడంపై ఆర్టీసీ అధికారులను నిలదీశారు.

జాతరలో తప్పిపోయిన ఛత్తీస్‌గఢ్ వాసి



సడవళి

తాడ్వాయి, ఫిబ్రవరి 24 : మేడారం జాతరలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మద్దేడుకు చెందిన సిద్దబోయిన సడావళి తప్పిపోయాడు. కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ట్రాక్టర్‌లో జాతరకు వచ్చి ఊరట్టం పరిధిలో విడిది చేశాడు. అమ్మవార్లను దర్శించుకునే క్రమంలో సడావళి తప్పిపోయాడని, రోజంతా వెతికినా జాడ తెలియకపోవడంతో ఆయన భార్య సబిత స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎవరికైనా కనిపిస్తే 9691616605, 949427 7201 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

బీఎస్ఎన్ఎల్ సేవలు భేష్

ములుగురూరల్, ఫిబ్రవరి 24 : మహా జాతరలో బీఎస్ఎన్ఎల్ సేవలు భేష్‌గా మారాయి. భక్తుల సౌకర్యార్థం ఎలాంటి సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా ఐదు శాశ్వత టవర్స్‌తో పాటు తొమ్మిది తాత్కాలిక టవర్స్ ఏర్పాటు చేశారు. ఐటీడీఏ, డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అడ్వెంటిసింగ్, ఏజెన్సీస్, అన్ని ఎలక్ట్రానిక్ పేపర్ మీడియాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ లిడ్జ్ లైన్ ఇచ్చారు. 24 గంటల పాటు నెట్‌వర్క్ మెయింటెనెన్స్, మానిటరింగ్ కోసం 20 మంది ఇంజినీర్స్‌కు విధులు కేటాయించారు.

పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 24: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతాపూర్)లో ఒకటో తరగతిలో ప్రవేశాల కోసం జిల్లాలోని ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి జిల్లా అధికారి సునీత శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థులు 1 జూన్ 2017 నుంచి 31 మే 2018 మధ్య జన్మించి ఉండాలని, గ్రామీణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించరాదని తెలిపారు. అర్హులైన ఎస్సీ విద్యార్థులు కులం, ఆదాయం, నివాసం, జనన ధ్రువీకరణ పత్రం, రేషన్, ఆధార్ కార్డులు, పాస్ ఫొటో తీసుకెళ్లి దగ్గరలోని మీ సేవా కేంద్రం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మార్చి 12 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలో అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేడారం సిత్రాలు..

నిద్ర చోటెరుగదు..

మంగపేట, ఫిబ్రవరి 24 : నిద్ర చోటెరుగదంటారు పెద్దలు.. మేడారం జాతరలో బెలూన్లు విక్రయించి పొట్ట పోసుకునే ఓ కుటుంబం బాగా అలసిపోయి బస్టాండ్‌కు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న రాళ్లు, చెత్త ఉన్న ప్రదేశంలో ఆదమరిచి నిద్రపోతున్న దృశ్యం 'నమస్తే' కెమెరాకు చిక్కింది.

బస్టాండ్‌కు వెళ్లే రోడ్డు పక్క రాళ్లు ఉన్న ప్రదేశంలో నిద్రిస్తున్న ఓకుటుంబం

అలసిపోయాం.. కాస్తా కునుకు తీద్దాం..

బస్టాండ్‌లో అలసిపోయి నిద్రిస్తున్న భక్తులు

మంగపేట : సుదూర ప్రాంతాల నుంచి మేడారం జాతరకొచ్చిన భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి, గంటల తరబడి క్యూలో నిలబడి దర్శనం చేసుకున్నారు. అర్ధరాత్రి దాటాక బస్టాండ్‌కు చేరుకున్న భక్తులు అలసిపోయి అక్కడే కునుకు తీశారు.

హమ్మయ్య.. దోమల బాధ తప్పింది..

వెంట తెచ్చుకున్న దోమతెర వేసుకొని నిద్ర పోతున్న ఓ కుటుంబం

మంగపేట : మేడారం జాతరకొచ్చినా తమ వెంట దోమతెరను మాత్రం మర్చిపోలేదా కుటుంబం. దర్శనం అయ్యే సరికి రాత్రి అయినట్టుంది. ఇంకేముంది ఇంత ముద్ద తిని మేడారం ఆర్టీసీ బస్టాండ్‌లోనే దోమతెర వేసుకొని ఉదయం వరకు ఇలా ప్రశాంతంగా నిద్రిస్తుండడం కనిపించింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-323107

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

WANTED

★ Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.** NTW-000

★ Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.** NTW-5693

★ **హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-AII

HOUSE FOR SALE

★ Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785. NTW-323208

B.SC NURSING ADMISSIONS

★ B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.** NTW-0353

PLOT FOR SALE

★ ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవీక **9581478475** NTW-323017

★ **హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

ప్లాట్లు కొనబడును

★ **హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల,** రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

లీజుకు ఇవ్వబడును

★ నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజ్‌కు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజ్‌కు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574. NTW-322986

For Classified Ads
Please Contact...
HANAMKONDA
9182777552
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించ